క్లుప్తంగా

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

హసన్‌పర్తి: వేసవి సెలవుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక క్లాసులు, సమ్మర్ క్యాంప్‌లు నిర్వహిస్తే చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణ రాజు హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి తరగతులు నిర్వహిస్తే గుర్తింపు రద్దు చేస్తామని అన్నారు.

కుమారస్వామికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం పరిశోధకుడు కె.కుమారస్వామికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. తొలితరం తెలంగాణ కథలు, గ్రామీణ జీవన సంస్కృతి అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కుమారస్వామికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ యాదగిరి పర్యవేక్షణలో కుమారస్వామి తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. కుమారస్వామి ప్రస్తుతం హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి డిగ్రీ, పీజీ కళాశాలలో అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన అధికారులు

కాజీపేట: 63వ డివిజన్ అంబేడ్కర్ నగర్‌లో ఇటీవల వివాదాస్పదంగా మారిన స్థలాన్ని రెవెన్యూ అధికారులతో పాటు మండల సర్వేయర్లు శుక్రవారం సందర్శించి ప్రాథమికంగా సర్వే చేశారు. మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగంతో పాటు బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు అధికారులు పరిశీలించారు. స్థల వివాదంపై ప్రత్యేక నివేదికను తయారు చేసి మండల, జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఆర్ఐ దశరథరామిరెడ్డి, మండల సర్వేయర్ సదయ్య పాల్గొన్నారు.

ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలి



ఖిలా వరంగల్: జాతీయ సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీఉల్లాఖాద్రీ సూచించారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తుమ్మెర భవనంలో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలని, మతతత్వ విద్వేషాలను రూపుమాపాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పోరాడాలని సూచించారు. ఆ దిశగా ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తూ అగ్రభాగన నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ప్రతినిధులు సుధీర్, జగదీష్, సాయి, సుమన్, ప్రశాంత్, శేషాద్రి, అనిల్, మనోజ్ పాల్గొన్నారు.

వాహనాలకు నంబర్ ప్లేట్లు తప్పనిసరి

కాజీపేట: ప్రతీ ద్విచక్ర వాహనానికి ముందు, వెనుక నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని ట్రాఫిక్ సీఐ నాగబాబు హెచ్చరించారు. సీపీ అంబర్ కిశోర్‌ఝా ఆదేశం మేరకు వాహనాల నంబర్ ప్లేట్లపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తున్నట్లు చెప్పారు. నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న పలు వాహనాలను కాజీపేట చౌరస్తాలో శుక్రవారం అదుపులోకి తీసుకుని వాటి వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ – చలాన్ ద్వారా జరిమానా విధించడంతో పాటు అన్ని వాహనాలకు క్షేత్ర స్థాయిలోనే నంబర్ ప్లేట్లు పెట్టించారు.

అతుల్‌కుమార్ మృతి ఉద్యమాలకు తీరని లోటు

దేశాయిపేట: ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో అంజన్ శుక్రవారం మృతి చెందడంపై భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ప్రగాఢ సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

మార్కెట్ ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు అందించాలి

వరంగల్: తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్ల పింఛన్లను వెంటనే అందించాలని వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగపురి సారయ్య, సహాధ్యక్షుడు తీగల కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి జారతి సత్యనాథ్ ఒక ప్రకటనలో సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మార్కెట్ కమిటీ ఉద్యోగులు, పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

రోడ్లపైనే కూరగాయల విక్రయం

- ఖాళీగా మార్కెట్ షెడ్లు
- పార్కింగ్ స్థలాలను సొంతానికి వినియోగించుకుంటున్న దుకాణాదారులు
- ఇరుకు రోడ్డుతో తప్పని ఇబ్బందులు
- చోద్యం చూస్తున్న పోలీసులు, మున్సిపల్ అధికారులు



మార్కెట్ రోడ్డులో పోలీసు వాహనం వెళ్లకుండా అడ్డుగా ఉన్న ట్రాన్స్‌పోర్టు వాహనం



కూరగాయల మార్కెట్‌లో ఖాళీగా ఉన్న షెడ్లు



రోడ్డుపై కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

పరకాల : కూరగాయల మార్కెట్ నిర్మాణం చేస్తే వ్యాపారస్తులతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందనే ఆలోచనతో మూడేళ్ల క్రితం గత ప్రభుత్వం రూ. కోటిన్నర నిధులతో మార్కెట్‌ను ఆధునీకరించింది. సుమారు 150 మంది వ్యాపారస్తులకు అందుబాటులో ఉండేలా షెడ్లను ఏర్పాటు చేసింది. అయితే షెడ్లను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు కూరగాయల వ్యాపారస్తులు పోటీ పడ్డారు. దీంతో కథ మొదటికి వచ్చింది. ఒకొరికొకరు పోటాపోటీగా రోడ్ల మీదకు చేరుకొని వ్యాపారం చేస్తుండటంతో మార్కెట్‌లోని షెడ్లు చాలా వరకు ఖాళీ అయ్యాయి. మార్కెట్‌లో కంటే రోడ్డుకిరువైపుల కూరగాయల దుకాణాలే దర్శనమిస్తున్నాయి. దీంతో మార్కెట్ రోడ్డుకు వెళ్లాల్సిన వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పార్కింగ్‌కు స్థలం లేకపోవడంతో మార్కెట్ రోడ్డుకు వెళ్లాలంటే జంకుతున్నారు. పొరపాటున రోడ్డుపై వాహనం నిలిపితే పోలీసులు జరిమానాలు విధిస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పార్కింగ్ స్థలాలను సొంతంగా వినియోగం

కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల తీరు ఇలా ఉండగా కొందరు కిరాణం, ఇతర దుకాణాదారులు సైతం తమ ముందు ఉన్న పార్కింగ్ స్థలాలను సొంతంగా వినియోగించుకుంటున్నారు. గద్దెల నిర్మాణంతో పాటు దుకాణాలకు సంబంధించిన వస్తువులను పార్కింగ్ స్థలాల్లో ఉంచుతున్నారు. కొందరైతే కూరగాయల వ్యాపారస్తులకు తమ దుకాణాల ముందు అనుమతివ్వడానికి నెలవారీగా డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం. పార్కింగ్ స్థలాలను వ్యాపారస్తులు ఉపయోగించుకుంటూ వాహనదారులను ఇబ్బందులు పెడుతున్నా పోలీసులు, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వేళాపాళా లేదు..

దుకాణదారులకు సరుకులు సరఫరా చేసే ట్రాన్స్‌పోర్టు వాహనాలు వేళాపాళా లేకుండా రోడ్డుపైకి రావడంతో వాహనాదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణంలో మార్కెట్ రోడ్డు ఇరుకుగా ఉండడంతో పాటు జయడీలక్స్ రోడ్డు, వెల్లంపల్లి రోడ్డులో ట్రాన్స్‌పోర్టు వాహనాలను సమయపాలన లేకుండా గంటల కొద్ది నిలుపుతున్నారు. ముఖ్యంగా సివిల్ ఆసుపత్రికి వెళ్లే మార్కెట్ రోడ్డులో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. టాన్స్‌పోర్టు వాహనాలు రోడ్డుపై నిలపడంతో అంబులెన్స్, ఎమర్జెన్సీ వాహనాలు సైతం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. పోలీసు, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే సత్యనారాయణరావు



పార్టీలో చేరుతున్న నాయకులు

శాయంపేట : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకోడెపాక, శాయంపేట గ్రామాల్లో శుక్రవారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పి గద్దె దించాలని అన్నారు. అందుకు ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి బీజేపీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధిని తెలుపాలని అన్నారు. బీజేపీ హయాంలో నిత్యవసర సరుకుల ధరలు, ,పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా పెరిగాయని, ప్రజలు గమనించాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రప్రకాశ్, నాయకులు ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణి, రవి, రవి, రెడ్డి, కృష్ణమూర్తి, కుమారస్వామి పాల్గొన్నారు.

అధికారులు సీరియస్‌గా పని చేయాలి

మండల అభివృద్ధికి అధికారులు సీరియస్‌గా పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ ఫణిచంద్ర అధ్యక్షతన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. చలివాగు ప్రాజెక్టు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కాంట్రాక్టర్ పనిచేయకపోతే కాంట్రాక్ట్‌ను రద్దు చేసి కోటి రూపాయలు చొప్పున సబ్ కాంట్రాక్ట్ ఇప్పించి జూన్ వరకు పనులు పూర్తిచేయాలన్నారు. రైతుల పొలాల్లో మట్టి పోసుకునేందుకు చెరువులో ఫీటున్నర వరకు త్వకాలు జరిపేందుకు అనుమతి ఇవ్వాలని అన్నారు. అధిక వర్షాలతో భూపాలపల్లి నియోకవర్గంలో 124 చెరువులు కొట్టుకుపోగా 55కోట్లతో చెరువు మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అయితే కోఆపరేటివ్ అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సుభాషిణి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు ..అండగా ఉంటా : ఎర్రబెల్లి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో దయాకర్‌రావు

ఐనవోలు : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలెవరూ అధైర్య పడొద్దని, అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వనమాల కనపర్తి గ్రామానికి చెందిన సుమారు 100 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. అబద్ధాల బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి మారేపల్లి సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ రిపిక రమేష్, మహిళ అధ్యక్షురాలు సింగారపు పుష్ప, మాజీ వార్డు సభ్యుడు బండి సతీష్, శకుంతల, కళా, కోమల, శ్యామ్, చింటు ఉన్నారు. మండల ఇన్‌చార్జ్ గోపాల్‌రావు, వైస్ ఎంపీపీ మోహన్, నాయకులు చందర్, రాజు, కిషన్, రాజు, శ్వేత, పూల, కుమారస్వామి, రంజిత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో మాదిగలకు అన్యాయం

- ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు రామచంద్రం



ప్రచార కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాంచంద్రం

కమలాపూర్ : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో మాదిగలు, మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం అన్నారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ ఎన్నికల ప్రచార కరపత్రాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా మాదిగలను రాజకీయంగా ఎదగకుండా అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నరేంద్రమోదీని ప్రధాని చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోడేటి రాజు, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకుడు మారెపెల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు నద్దునూరి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భూమయ్య, నరేష్ పాల్గొన్నారు.

రాణి రుద్రమదేవిపై చర్యలు తీసుకోవాలి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కమలాపూర్ : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ఆరోపణలు చేసిన బీజేపీ నాయకురాలు రాణి రుద్రమదేవిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ట్రావెల్స్ అధినేత నుంచి రూ.కోటిన్నర విలువైన కారు తీసుకున్నారని, ఎన్‌టీపీసీ నుంచి బూడిద తరలించే లారీలను అడ్డగించి కాంట్రాక్టర్‌ను బెదిరించి రూ.2 కోట్లు వసూలు చేశాడని, గ్రానైట్ లీజు పేరుతో యజమానులకు లాభం రాకుండా కుటుంబ సభ్యులకు దోచిపెట్టాడని, కరీంనగర్ పార్లమెంట్ టికెట్ అమ్ముకున్నారని ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో రాణి రుద్రమదేవి నిరాధార ఆరోపణలు చేయడం హేయమైన చర్య అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిష్ఠకు భంగం కలిగేలా, ఆయన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా నిరాధార ఆరోపణలు చేసిన ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు కోరారు. హుజూరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్‌గౌడ్, నాయకులు పోడేటి భిక్షపతి, ఆడెపు శ్రీకాంత్, గట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ, గందసిరి భిక్షపతి, రమేష్, పర్శ రాములుగౌడ్, శివానందం, సంతోష్, ఉపేందర్, అశోక్ పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే రెడ్‌క్రాస్ లక్ష్యం



దామెర : పేదలకు సేవ చేయడమే రెడ్‌క్రాస్ లక్ష్యమని రాష్ట్ర పాలక వర్గ సభ్యులు శ్రీనివాసారావు, రమణారెడ్డి అన్నారు. మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో గల వృద్ధులకు శుక్రవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డీసెబిలిటీస్ సీనియర్ సిటీజన్స్' భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాల వృద్ధులకు ఇంటి వద్దనే సేవలందించేందుకు హనుమకొండ రెడ్‌క్రాస్ సంస్థ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలను వృద్ధులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కిషన్‌రావు, తహర్‌మసూద్, సిబ్బంది శివకుమార్, గంగాధర్, పవన్, రమేష్, శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

ఆత్మకూరు : ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రేవూరి రణధీర్‌రెడ్డి, నాయకులు పర్వతగిరి రాజు, పరికిరాల వాసు, రేవూరి జయపాల్‌రెడ్డి, మైనారిటీ సెల్ నాయకుడు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

'బండి'ని గెలిపించాలి

కమలాపూర్ : బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి కోరారు. మండలంలోని శంభునిపల్లిలో శుక్రవారం ఆయన బండి సంజయ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

హుండీ లెక్కింపు



వేలేరు : మండలంలోని మల్లికుదుర్ల శివారులో గల గట్టు మల్లికార్జునస్వామి ఆలయ హుండీలను ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. నెలరోజుల కాలానికి రూ.90 వేల 226 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. దేవాదాయ ధర్మాదయ శాఖ డివిజన్ పరిశీలకుడు శేఖర్, పూజారులు వినయ్‌శర్మ, మహేశ్ శర్మ, వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామంలో ఓరుగల్లు జిల్లా సహకార సంఘం (ఒడీసీఎంఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆ గ్రామ రైతులు వంగాల రామ్‌రెడ్డి, రాజిరెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని తాలు లేకుండా 17శాతం లోపు తేమ ఉండేలా చూసి కొనుగోలు కేంద్రానికి తరలించాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, సాధారణ రకానికి 2,183 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. ఆధార్‌కార్డు, పట్టా బుక్కు, బ్యాంకు ఖాతా బుక్కు జిరాక్స్‌లను నిర్వాహకులకు అందించాలని కోరారు.

బీజేపీలో చేరిన నాయకులు



పరకాల: బీఆర్ఎస్ పరకాల పట్టణ సమన్వయ సమితి సభ్యుడు దగ్గు విజేందర్‌రావుతో పాటు మరో 50 మంది బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

మండల సభ వాయిదా

శాయంపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీఓ ఫణిచంద్ర తెలిపారు.

నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి : అరూరి



దామెర : మాట్లాడుతున్న రమేష్



ఆత్మకూరు : మాట్లాడుతున్న అరూరి రమేష్

దామెర : భారతదేశ అభివృద్ధి నరేంద్ర మోదీతోనే సాధ్యమవుతుందని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధానకూడలి వద్ద పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించి మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పది సంవత్సరాలుగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మెద్దని, ఆ పార్టీలు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రిజర్వేషన్లపై చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఆపాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకుడు కాశీప్రసాద్, మంద అయిలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, నాయకులు రమేష్, రాజ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి రోడ్‌షోలో నిర్వహించి ప్రసంగించారు. దేశంలో మోదీ నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలన స్కాంలతోనే నడిచిందని ఆరోపించారు. కడియం శ్రీహరి దగాకోరు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దళితులను ఎదగకుండా కుట్రలు పన్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు శ్రీరాములు, రాజేశ్వర్‌రావు, జిల్లా నాయకులు అయిలయ్య, సమ్మిరెడ్డి, సత్యనారాయణ, మండల అధ్యక్షుడు రాజు, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి, పైడి తదితరులు పాల్గొన్నారు.

11న 'భద్రకాళి'కి కుంకుమ పూజ

ఖిలా వరంగల్: ఈనెల 11న భద్రకాళి దేవస్థానంలో గ్రేటర్ వరంగల్ పెరక కుల సంఘం ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ, అభిషేకాలు, నిత్యాహ్నికం, మకర వాహన సేవ, ఎదుర్కోళ్ల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సంఘ గౌరవ అధ్యక్షుడు దిడ్డి నరేందర్, కేయూ ప్రొఫెసర్ సంఘ అధ్యక్షుడు వడ్డే రవీందర్ తెలిపారు. ఈనెల 9నుంచి 20వ తేదీ వరకు జరగనున్న భద్రకాళి, భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవంలో భాగంగా వరంగల్ రైల్వేగేట్ పెరకవాడలోని ప్రతాపరుద్ర కల్యాణ మండపంలో శుక్రవారం పెరక కుల సంఘం ప్రతినిధుల సమావేశం జరిగింది. పెరక కుల బంధువులు భారీ సంఖ్యలో తరలివచ్చి కుంకుమ పూజలో పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో రాధాకృష్ణ, సంగని మల్లేశ్వర్, ఎంబాడి రవీందర్, శేఖర్, సుంచు కట్టమల్లు, చింతం యాదగిరి, అచ్చ వినోద్ కుమార్, రమేష్, రవి, రాజేష్, శరత్, శ్రీనివాస్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు వాయిదా వేయాలి

వరంగల్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదెళ్ల శరత్ డిమాండ్ చేశారు. వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం కళాశాలలో జిల్లా కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేయూ పరిధిలోని డిగ్రీ 2, 4, 6వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 6నుంచి 16వరకు నిర్వహించడానికి అధికారులు షెడ్యూల్ విడుదల చేశారన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో అన్ని సెమిస్టర్ పరీక్షలు జూన్ రెండో వారానికి వాయిదా వేసినట్లు గుర్తుచేశారు.

విద్యార్థినులకు ఆర్థికసాయం అందజేత



వేలేరు : విద్యార్థులను సన్మానిస్తున్న సద్దాం హుస్సేన్

వేలేరు : ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 9.7 సాధించి మండల టాపర్లుగా నిలిచిన పల్లా సాహితి, సాహిత్యను మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ శుక్రవారం సన్మానించారు. రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులపై చదువులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరా దృష్టికి తీసుకువెళ్లి సాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అక్కల శంకర్, అనిల్, రణదీర్ రెడ్డి, సలీం మాలిక్, ప్రశాంత్, భరత్ పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన మేకల రాధ ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఓడీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. 50 కిలోల బియ్యం, కొంత ఆర్థికసాయం అందించారు. ఈర్ల చిన్ని, మేకల చిరంజీవి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

పరకాల : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలో చేపట్టిన ఏర్పాట్లను స్థానిక ఎన్నికల అధికారులు శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వద్ద విద్యుత్, తాగునీరుతో పాటు వృద్ధులు, వికలాంగులను పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు వీలుగా ర్యాంపుల ఏర్పాటు పనులు పరిశీలించారు. ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులతో పాటు తహసీల్దార్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ నర్సింహ పాల్గొన్నారు.